## ఖైరతాబాద్‌లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: దానం నాగేందర్

ఖైరతాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధి, ప్రాంతాలలోని బస్తీల, కాలనీలలోని ప్రజాసమస్యల పరిష్కార మార్గమే తమ ధ్యేయమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొంటున్నారు. తమ నియోజక వర్గాన్ని అన్ని రంగాలల్లో అభివృద్ధి చేసి ఖైరతాబాద్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టిసారించినట్లు నాగేందర్ అనుచర వర్గం, కొందరు నాయకులు చెబుతున్నారు. మంచి నీరు, డ్రైనేజీలు ఎక్కడా పొంగిపొర్ల కుండా ఉండడం, విద్యుత్ తదితర వంటి సమస్యలను మరోవైపు ఆయన దృష్టికి వచ్చిన పలు సమస్యలపై స్పందిస్తున్నారు. అంతేకాకుండా పెండింగ్‌లో ఉన్నటువంటి వాటిని వెంటనే పరిష్కార మార్గం చూపాలని సంబంధిత అధికారులకు తెలిపారని వారంటున్నారు.

### ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారికి దుప్పట్లు పంపిణి

అల్వాల్, డిసెంబరు 20 ప్రభాతవార్త: ఫుట్‌పాత్‌లను తమ ఆవాసంగా చేసుకుని నిద్రిస్తున్న వారికి సత్యసాయి సేవా సమిత ప్రతినిధులు దుప్పట్లు అందించారు. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారు జాము వరకు పట్టణంలో ప్రతినిధులు పర్యటించడం జరిగింది. నిద్రా బంగం కలగకుండా అభాగ్యులుపై దుప్పట్లు కల్పి తమ సేవా దాతృత్వాన్ని ప్రదర్శించడం జరిగింది. మానవ సేవయే మాధవ సేవ అన్న తమ గురువు శ్రీ సత్యసాయి సూచించిన మార్గంలోనే తాము ప్రయాణిస్తున్నామని జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కోఆర్డినేటర్ డిసి ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చందన్ నారాయణ రెడ్డి మహేష్ సత్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: జడ్‌సి మమత

అల్వాల్, డిసెంబరు 20 ప్రభాతవార్త: రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఉండాలని జడ్‌సి మమత సిబ్బందికి స్పష్టం చేశారు. మంగళవారం అల్వాల్‌లో పర్యటించిన ఆమె రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తీసుకుంటున్న చర్యలను డిసి నాగమణి ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చే రాష్ట్రపతి హకీంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ల్యాండ్ అవుతారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళతారు. రెండు రోజులు పర్యటనలో బాగంగా రాష్ట్రపతి సంచరించే పరిసరాలను జడ్‌సి పరిశీలించారు. రోడ్ల పరిశుభ్రత పట్ల మరింత దృష్టిని కేంద్రీకరించాలని కోరారు. పారిశుధ్యం విషయంలో పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ చిన్నారెడ్డి ఇఇ రాజు డిఇ మహేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అడ్డగుట్టలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి : బిజెపి నేతలు



జలమండలి జిఎం రమణారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అడ్డగుట్ట బిజెపి నేతలు

అడ్డగుట్ట, డిసెంబర్ 20 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో మంచినీరు సివరేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బిజెపి నాయకులు జి.హంసరాజ్, గెల్లు ఉదయ్ యాదవ్‌లు మంగళవారం సికింద్రాబాద్ జలమండలి జనరల్ మేనేజర్ రమణారెడ్డికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇటీవల అడ్డగుట్టలో నిర్వహించిన పాదయాత్రలో ఆయన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరిం చాలిన జిఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.నందు పాల్గొన్నారు.

## చర్చిలో క్రిస్మస్ గిఫ్టుల పంపిణీ



క్రిస్మస్ గిఫ్టులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బేతిసుభాస్‌రెడ్డి, శాంతిసాయిజన్ శేఖర్

నాచారం, డిసెంబర్ 20 ప్రభాతవార్త: ప్రభుత్వం అందజేసే క్రిస్మస్ గుఫ్టులను నాచారం డివిజన్‌లోని పలుచర్చిలల్లో ఎమ్మెల్యే బేతిసుభాస్‌రెడ్డి, కార్పొరేటర్ శాంతిసాయిన్ శేఖర్ పంపిణీ చేశారు. అన్నపూర్ణకాలనీలోని ఎస్‌పిఎస్ చర్చిలో పలువురి పాస్టర్లకు, క్రైస్తవులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, నాచారం ఇన్స్‌పెక్టర్ కిరణ్‌కుమార్, కట్టబుచ్చన్న గౌడ్, పాస్టర్లు సునీల్, విలియం, శ్యాయ్, స్టీవెన్, బాలమని, ప్రవీణ్, సురేష్, స్వామి, రవికాంత్‌త, బాలయ్య, తిమోతి, రూపస్‌తదితరులు పాల్గొన్నారు.

### వాటర్‌బోర్డు ఎండి దానకిషోర్‌ను కలిసిన కార్పొరేటర్

చిక్కడపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న మంచినీరు,డ్రైనేజీకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ వాటర్‌బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ దానకిషోర్‌ను కలిసి మంగళవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నగర నాయకుడు ఎ.వినయ్‌కుమార్‌తో పాటు మాధవరావు కాలనీ, పంచముఖి కిరణవీధి స్థానికులు, సోమిశెట్టి శ్రీనివాస్, సంజయ్, రాజేష్, నాగరాజ్, రమేష్, కాంతారావు, శేఖర్‌రెడ్డి, బ్రహ్మతదితరులు పాల్గొన్నారు. ఆరు నెలలుగా ఈ పనులు పెండింగ్‌లో ఉన్నాయని ఎండి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించి వాటర్‌బోర్డు ఎండి దానకిషోర్ సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రాంతంలో క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మాయాదవ్

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు అశోక్‌రెడ్డి**



స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వాలీబాల్ క్రీడాకారుడు అశోక్‌రెడ్డి

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త : విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకు తమ వంతు కృషి చేయాలని ప్రముఖ వాలీబాల్ క్రీడాకారుడు అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. కూకట్‌పల్లి జోన్‌లో నారాయణ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా అశోక్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు బావితరానికి బాటలు వేస్తాయని ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి తోడ్పాటు ఇస్తాయన్నారు. క్రీడల్లో విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న నారాయణ విద్యా సంస్థల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల డిజిఎం గోపాల్‌రెడ్డి, కూకట్‌పల్లి జోన్ ఏజీఎం వి.వేణుగోపాల్, కూకట్‌పల్లి జోన్ నారాయణ విద్యా సంస్థల అద్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థ పూర్తి స్థాయిలో ప్రక్షాళన

**ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



పాదయాత్రలో ఎమ్మెల్యే

అల్వాల్, డిసెంబరు 20 ప్రభాతవార్త: డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. మంగళవారం అల్వాల్ డివిజన్ పరిధిలోని చినరాయుని చెరువు సమీపంలో కొనసాగుతున్న డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఎస్ఎన్‌డిపి నిధులుతో ఇప్పటికే మోత్కుల కుంట నుంచి చినరాయుని చెరువు వరకు డ్రైనేజీ నిర్మాణం ఆఖరి దశకు చేరుకుందని ఎమ్మెల్యే వివరించారు. మరో నాలుగు నెలలు కాలంలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ బల్వంత్ రెడ్డి సూర్యకిరణ్ నాగేశ్వర్ రావు సాయిరామ్ కవిత జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వేత్తలు ముందుకు రావాలి : ఎమ్మెల్యే సాయన్న




మారేడ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జి.సాయన్న తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థినీలు ఉన్నత చదువులు చదివేందుకు తగిన ప్రోత్సాహాన్ని అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, వంటి వ్యాపార వేత్తలు ముందుకు రావాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 512 మంది విద్యార్థినీలకు ముంజూరైన చెక్కులను ఎమ్మెల్యే సాయన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి యేటా లాబాల్లోని 5 శాతం డబ్బులను పేద విద్యార్థులకు ఖర్చు ఏసెం దుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ గ్రూప్ ఏఎస్‌రావ్ స్టోర్ హెడ్ షిహబ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్. శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నివేదిత, పిట్ల నాగేశ్, సదానంద్ గౌడ్, రాఖేష్ కుమార్, మారే డ్‌పల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్వల్ పాల్గొన్నారు.

## వీధి కుక్కల బెడద లేకుండా కృషి : కమిషనర్

**బ్లూక్రాస్ సంస్థతో ఎంఓయును రెన్యూవల్ చేసిన కమీషనర్**

నార్సింగి, డిసెంబర్ 20 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి, ప్రజలను కుక్కల బెడద నుంచి కాపాడుతున్నామని కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కార్పోరేషన్ కార్యాలయంలో బ్లూక్రాస్ షెల్టర్ డైరెక్టర్ అండ్ సిఎఫ్ఓ కుమారితో ఎంఓయు రెన్యూవల్ ప్రతిని కమీషనర్ అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ గత ఏడాది కాలంగా బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో వందలాది వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించామని, దీంతో గణనీయంగా వీధి క్కుల సంఖ్య తగ్గిందన్నారు. గతంలో వీధి కుక్కలకు సరైన ఆహారం అందక పోవడంతో అవి మనుషులను కరిచేవని, ఇటీవల కుక్కలు కరిచిన సంఘటనలు కనిపించడం లేదన్నారు. గతంలో ఉన్న కుక్కలే వీధుల్లో ఉంటున్నాయని, కొత్తగా కుక్క పిల్లలు పుట్టడం చాలా తగ్గిపోయిందన్నారు. ఈ సంవత్సరం మంచి ఫలితాలు రావడంతో మళ్లీ బ్లూక్రాస్ సంస్థతో చేసుకున్న ఒప్పందంను రెన్యూవల్ చేశామని కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి వివరించారు.

## జీవో నెం.71 తో నష్టపోతున్న కార్మికులకు జీతాలు ఇవ్వాలి


**కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్**



వినతిపత్రాన్ని అందజేస్తున్న సిఐటీయూ నాయకులు

తార్నాక, డిసెంబర్ 20 ప్రభాతవార్త: ఓ.యూలో జీవో నెం.71 తో నష్టపోతున్న కార్మికులకు జీతాలు ఇవ్వాలని కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయూ) అధ్యక్షులు టి.మహేందర్ డిమాండ్ చేశారు. ఓయూలో జరుగుతున్న ఎగ్జిక్యూటివ్ సమావేశం (ఇసి)లో ఓయూలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికుల జీతాలను పెంచాలనే అంశంపై చర్చించాలని ఆయన కోరారు. ఈ మేరకు రిజిస్టర్ ప్రొ.లక్ష్మినారాయణ, ఈసీ మెంబర్ వి.అప్పారావు, సయ్యద్ తలాత్ సుల్తానా, పెరిక శ్యామ్ తదితరులకు వినతిపత్రాలను వేరు వేరుగా అందజేసినట్లు వారు చెప్పారు. తమకు న్యాయం చేస్తామని వారు హామినివ్వడం జరగిందన్నారు. ఈ సందర్భంగా మహేందర్,ఆర్.సితారాం మాట్లాడుతూ ఓయూలో వివిధ విభాగాల్లో సుమారు 382 మంది కార్మికులు 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని వారికి సరైన న్యాయం చేయడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌రావు, టి.నరేష్,పి. శ్రీనివాస్ నాయక్, డి. బాలకృష్ణ, శివ, ఆర్.లక్ష్మణ్ రాథోడ్, నాగరాజు, సిహెచ్. మోహన్, లక్ష్మణ్‌గౌడ్, నాగ సత్యం, డి. మహేందర్, అనసూయ, శ్యామల, స్వప్న, సుజాతతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యక్షులు సమీర్ వలీ ఉల్లా,చార్మినార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.వెంకటేష్ తదితరులు

చార్మినార్,డిసెంబరు 20 ప్రభాత వార్త : పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.వెంకటేష్ అన్నారు.గాంధీ భవన్‌లో మంగళవారం హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సమీర్ వలి ఉల్లా అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయటానికి అన్ని వర్గాల నేతలను కలుపుకుని జిల్లా నూతన అధ్యక్షులు సమీర్ వలి ఉల్లా పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలోచార్మినార్ కాంగ్రెస్ నాయకులు అస్గర్ అలీ,టి.చంద్రశేఖర్,జి.దినేష్,కె.సురేష్ బాబు,ముస్తాఫాఅలీ,అస్లాంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నాయి బ్రమ్మాణుల వృత్తి పరిరక్షణకు అసెంబ్లీలో చర్చించి జిఓ తీసుకువస్తా

**కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కెపివివేకానంద్**



కుత్బుల్లాపూర్ నాయి బ్రాహ్మణ సేవాసంఘు సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, డిసెంబరు 20 ప్రభాతవార్త : నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి తమప్రభుత్వం కట్టుబడి వుందని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో జరిగిన కుత్బుల్లాపూర్ నాయిబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో గత 45రోజులుగా నిర్వహిస్తున్న నాయిబ్రాహ్మణ సంకల్పదీక్ష ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు తమ హకుకల సాధనకోసం సంఘటితంగా ముందుకువస్తే ప్రభుత్వపరంగా వాటి పరిష్కా రానికి చర్యలు చేపడతామని హామీఇచ్చారు. కార్పొరేట్ సంస్థలు నాయి బ్రాహ్మణుల వృత్తిలోకి రాకుండా అసెంబ్లీలో చర్చించి జిఓను విడుదల చేసేందుకు తగినచర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గపరిధిలోని గాజులరామా రంలో నాయి బ్రాహ్మణుల కమిటీహాలు నిర్మాణానికి తగిన చర్యలు చేపడతామని హామీఇచ్చారు. సమావేశంలో నాయిబ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులు పాల్వాయి శ్రీనివాసులు, వికాస్‌నాయి, ప్రధానకార్యదర్శి పరమేశ్‌నాయి, శ్రీనివాస్‌నాయి, రాచమల్ల బాలకృష్ణ, ఆనంద్, ధన్‌రాజ్, ఎ.రేణయ్యనాయి, పరమేశ్‌నాయి, శ్రీనివాస్‌నాయి, రవిబాబునాయి, సురేశ్‌నాయి, మహేందర్‌నాయి, మీడియా ప్రచారకార్యదర్శి బంటు ప్రవీణ్‌నాయి, బిక్షపతి నాయి, ఎస్.ఎం.ఎస్.సురేశ్‌నాయి, హనుమంతునాయి, వెంకటేశ్‌నాయి, కుమార్‌నాయి, మైలారం యాదగిరినాయి, సురేందర్‌నాయి, నిజాంపేట్ ఎల్లయ్యనాయి, తెలంగాణ రాష్ట్ర ప్రజా యువజన యువశక్తినాయి, బాలాజీ నాయి, వి.ఎస్.ఆర్.వెంకట్, ఎ.సాయినాయి తదితరులు పాల్గొన్నారు.

## వియస్టీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల్లో ఎన్‌ఎన్‌ఆర్ గ్రూప్ ఘవిజయం

**5వసారి అధ్యక్షుడిగా గెలుపొందిన వీఎస్‌ఆర్**

**ఈ విజయం నాయిని నర్సింహారెడ్డికి అంకితం**



వియస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా గెలుపొందిన శ్రీనివాస్‌రెడ్డి విజయోత్సవ ర్యాలీ

చిక్కడపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త: వియస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికల్లో ఎన్‌ఎన్‌ఆర్ గ్రూప్ తరఫున పోటీ చేసిన మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అల్లుడు, రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి తన సమీప ప్రత్యేర్థి ఐఎన్‌టియుసి నేత, మాజీఎంపి డాక్టర్ జి.సంజీవరెడ్డిపై 257 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. బాగ్‌లింగంపల్లి యూనియన్ కార్యాలయంలో ఎన్నికల పోలింగ్‌లో మొత్తం ఓట్లు 405 కాగా 397 కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వి.శ్రీనివాస్‌రెడ్డికి 327 ఓట్లు పోల్‌కాగా జి.సంజీవరెడ్డికి 70 ఓట్లు పోల్ అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కార్మిక శాఖ జంటనగరాల జాయింట్ కమిషనర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి వివరించారు. ఎన్నికల కౌంటింగ్ అనంతరం 257 ఓట్లతో శ్రీనివాస్‌రెడ్డి గెలుపొందినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, కోశాధికారి ప్రభాకర్, చీఫ్ వైస్‌ప్రెసిడెంట్ థాంప్సన్, నరేందర్‌గౌడ్, రవియాదవ్, టిఆర్ఎస్ నేతలు రేషం మల్లేష్, సిరిగిరి కిరణ్, సిరిగిరి శ్యామ్, నేతా శ్రీనివాస్, కార్తీక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఈ విజయం నాయిని నర్సింహారెడ్డికి అంకితం : వి.శ్రీనివాస్‌రెడ్డి**

వరుసగా 5వ సారి వియస్టీ కార్మికులు తనపై నమ్మకాన్ని ఉంచి గెలిపించారని, ఈ విజయం మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డికి అంకితమిస్తున్నట్లు వియస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా గెలుపొందిన వి.శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. కార్మికులకు పలుమార్లు వేతన ఒప్పందం, పదోన్నతులు, ఇంక్రిమెంట్స్ ఇప్పించడం జరిగిందన్నారు.

## ట్రెజరరీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా గంగుల పురుషోత్తం రెడ్డి



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త: తెలంగాణ ట్రెజరరీ, అకౌంట్స్ గెజిటెడ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా గంగుల పురుషోత్తం రెడ్డి ఎన్నికయ్యారు. ఈమేరకు రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి ప్రదీప్‌కుమార్‌పై 30ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఫలితాలను ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు విడుదల చేశారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పురుషోత్తమ రెడ్డి ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ఎస్‌టివోగా పనిచేస్తున్నారు. కాగా అసోసియేషన్ సహ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శిగా పరుశురామ్‌తోపాటు ఆరుగురు ఉపాధ్యక్షులు, ఐదుగురు కార్యదర్శులతోపాటు ఇతర కార్యవర్గం ఎన్నికైంది. ఈసందర్భంగా తనపై నమ్మకం ఉంచి భారీ మెజార్టీతో గెలిపించిన ఉద్యోగులకు అండగా నిలబడతానని అన్నారు.

### ప్యానెల్ లాయర్లు, లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్‌కు సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్

నాంపల్లి, డిసెంబరు 20 ప్రభాతవార్త : జాతీయ న్యాయసేవాధికార సంస్థ న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాలమేరకు మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, సెషన్స్‌జడ్జి బి.పాపిరెడ్డి అధ్యక్షతన మెట్రోలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైశ్వాల్ ఆధ్వర్యంలో మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు భవనం నాంపల్లిలో న్యాయసేవాధికార సంస్థ సమావేశమందిరంలో ప్యానల్ లాయర్లు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్‌కు, రిటైనర్ లాయర్లకు, మీడియేటర్లకు సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బి.పాపిరెడ్డి ప్యానల్ లాయర్లు, రిటైనర్ లాయర్లు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్, మీడియేటర్లు, అప్‌గ్రేడేషన్ గురించి, లబ్దిదారులకు గుణాత్మకమైన న్యాయసేవలను అందేలా చేయడంపై అవగాహన కల్పించారు. అలాగే క్రిమినల్ ట్రైల్‌లో క్రాస్ ఎగ్జామినేషన్ చేసేటప్పుడు జాగ్రత్తగా చేయాలని సూచించారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



అశోక్‌నగర్‌లో నాలా పూడికతీత కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

సైఫాబాద్, డిసెంబరు 20 ప్రభాతవార్త: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ చెప్పారు. ఇందుకు సంబంధించి ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నారని, ప్రజలు కూడా సహకరించాలని ఆమె కోరారు. ప్రజల సహకారం లేనిదే ఏ పనులు సాధ్యం కావన్నారు. మంగళవారం అశోక్ నగర్ నుంచి నారాయణగూడ వరకు ఉన్న నాలాలో పూడికతీత కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా ఆమె మాట్లాడారు. నాలాలో ఉన్న చెత్తా, చెదారాన్ని జిహెచ్ఎంసి సిబ్బందితో తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి అధికారులు దుర్గా ప్రసాద్, దివ్యా, శివ, బిజెపి నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్ ముదిరాజ్, జాకి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గం ఓబిసి కన్వీనర్‌గా కొడిచర్ల వినోద్

**మీడియా సెల్ కన్వీనర్‌గా మహేందర్ నియామకం**

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 20, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఓబిసి కన్వీనర్‌గా కొడిచెర్ల వినోద్‌కుమార్, నియోజకవర్గ ఓబిసి మీడియా సెల్ కన్వీనర్‌గా మహేందర్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ బిజెపి నాయకులు టిటిడి బోర్డు అడ్వైజరీ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును వివేకానందనగర్‌లోని వడ్డేపల్లి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు కుడిచర్ల వినోద్, మహేందర్‌లను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసే దిశగా తమవంతు కృషి చేయాలని సూచించారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానని చెప్పారు.

## ప్రభుత్వం సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందిస్తుంది : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

**ఖానాపూర్‌లో టిఎల్ఎం మేళా ప్రారంభం**



ఖానాపూర్ గ్రామంలో టీచింగ్ లర్నింగ్ మెథడ్స్ మేళాను ప్రారంభిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, డిసెంబర్ 20 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందిస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల విద్యాధికారి రాంరెడ్డి, నోడల్ ఆఫీసర్ విజయ్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఖానాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గండిపేట్, రాజేంద్రనగర్ మండలాలకు చెందిన "టీచింగ్ లర్నింగ్ మేళా"ను ఏర్పాటు చేశారు. ఈ మేళాను నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. రెండు మండలాలకు చెందిన 61.పాఠశాలల ఉపాధ్యాయులు గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలతో పాటు తెలుగు, ఆంగ్లం వ్యాకరణాలకు సంబంధించిన సూత్రాలు, సులభంగా అర్థం చేసే విధానాలను ఇక్కడ ప్రదర్శించారు. మూడు దశాబ్దాల బోధన అనుభవం ఉన్న ఉపాధ్యాయులు తయారు చేసిన వివిధ నమూనాలను విద్యార్థులు, నాయకులు, తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలోని ఉపాధ్యాయులు ఉన్నత విద్యను అభ్యసించిన వారే ఉంటారని, విద్యార్థి సామర్థ్యాన్ని బట్టి, వారికి అర్థమయ్యేలా బోధన చేస్తారన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత సర్కారు బడుల్లో నాణ్యమైన బోధన అందుతుందని, ఫలితాలు కూడా కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా వస్తున్నాయన్నారు. విద్యా వ్యవస్థలో రోజు రోజుకు వస్తున్న ఆధునిక సాంకేతికతను జోడించి విద్యార్థులకు పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పుస్తకాలలోని పాఠాలతో పాటు సామాజిక, ఆధ్యాత్మిక అంశాలపై అవగాహన కల్పించాలని, ఆట, పాటలలో కూడా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి సర్కారు బడులలో బలమైన పునాదులు వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, గండిపేట్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్ల వెంటేష్ యాదవ్, కౌన్సిలర్ విజిత ప్రశాంత్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సేవ.. భగవంతుడికి సేవే: కె.వి.రమణాచారి



దివ్యాంగులకు దుప్పట్లు, వాకర్లు అందజేస్తున్న రమణాచారి, శ్రీనివాస్, దేవదాసు, లక్ష్మణాచారి తదితరులు

రవీంద్రభారతి, డిసెంబరు 20 ప్రభాతవార్త : భగవంతుడి మానవుల సృష్టిలో దివ్యాంగులూ సవ్యాంగులతో సమానమేనని, అయితే వారు ఎదుర్కొనే సమస్యల దృష్ట్యా మానవ దివ్యాంగులకు సేవచేస్తే ఆ భగవంతుడికి సేవచేసినట్లేనని, సమాజంలో ధనవంతులతోపాటు ప్రతీఒక్కరూ తమకున్నదానిలో కొంత తమవంతు సామాజిక బాధ్యతగా నిరుపేదలకు, దివ్యాంగులకు దానం చేసి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. ప్రస్తుత చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంగళవారం మధ్యాహ్నం రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు సమన్వయంతో గత 25ఏళ్లుగా వివిధ పద్ధతుల్లో దివ్యాంగులకు సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు, అందులో నిజానికి ఈనాటిది ఒక పుణ్య కార్యక్రమమని, ప్రపంచంలో ఎంతోమంది దివ్యాంగులు ఎన్నో ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని, అందరికి కాకపోయినా కొందరికైనా తోడ్పడాలన్న అభిప్రాయంతో ఆపన్నహస్తం అందించేందుకు ముందుకొచ్చిన దాతలు అశ్విని సుబ్బారావు లూథియానా నుండి తెప్పించిన 50 దుప్పట్లు, చిక్కాదేవదాసు కొన్ని దుప్పట్లు, శ్రీనివాస్ 6 స్టిక్స్, 2 వాకర్లను డా. కె.వి.రమణాచారి దేవదాసు, శ్రీనివాస్‌లతో కలిసి 50మందికిపైగా దివ్యాంగులకు అందజేశారు.

## మంత్రి మల్లారెడ్డిని కలిసిన టిఎన్‌జిఓస్ జిల్లా నాయకులు



మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ నాయకులు మంత్రి మల్లారెడ్డిని కలిసి దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 20, ప్రభాతవార్త**

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డిని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా టిఎన్‌జిఓస్ నాయకులు మంగళవారం కలిశారు. జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్ ఆధ్వర్యంలో పలువురు టిఎన్‌జిఓస్ నాయకులు ఆయన నివాసంకు వెళ్లి కలిశారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల యూనియన్ జిల్లా 2023 డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి మల్లారెడ్డిని కలిసి ఆహ్వానించటం జరిగిందని జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టిఎన్‌జిఓస్ కేంద్ర సంఘం కార్యవర్గసభ్యులు పాలుబాయి ఈశ్వర్, కలెక్టరేట్ యూనిట్ ప్రసిడెంట్ జేమ్స్‌దాస్, శామీర్‌పేట యూనిట్ ప్రసిడెంట్ శ్రీనివాస్, మల్కాజ్‌గిరి యూనిట్ కార్యదర్శి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ వార్డుగా తీర్చిదిద్దుతాం



7వవార్డు వెంకటేశ్వర కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పరిశీలిస్తున్న కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ

**ఆమనగల్లు, డిసెంబర్20, ప్రభాతవార్త:**

వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతతను ప్రజలు భాధ్యతగా స్వీకరిస్తేనే స్వచ్ఛ భారత్ లక్ష్యం నెరవేరుతుందని ఆమనగల్లు మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ అన్నారు. పట్టణాలు, గ్రామాలు, వార్డులు, కాలనీలు, వీధులు స్వచ్ఛంగా ఉంటేనే ప్రభుత్వాల లక్ష్యం చేరుకుంటాయన్నారు. మంగళవారం తల్లోజు విజయ్‌కృష్ణ 7వ వార్డులోని వెంకటేశ్వర కాలనీలో మున్సిపాలిటీ కార్మికుల చేత పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయించారు. పలు ప్రాంతాలలో ఏర్పడిన చెత్త చెదారాన్ని తీసి వేయించి శుభ్రం పరిచారు. అంతకు ముందు వార్డులో విస్తృతంగా పర్యటించి వీధులను పరిశీలించి సిబ్బందితో పనిచేయించి ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు. వ్యర్థాలను రోడ్లు, బహిరంగ ప్రదేశాలలో వేయకుండా మున్సిపాలిటీ వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో వెంకటేశ్వర కాలనీవాసులు కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణపై ప్రశంసలు కురిపించారు.

## లంబాడీల భూమి జోలికొస్తే ఊరుకునేది లేదు



**పరిగి డిసెంబర్20,ప్రభాతవార్త :**

పరిగి మండల పరిధిలోని గడిసింగాపూర్ గ్రామపంచాయతీలో గిరిజనులకు చెందినటువంటి 23 ఎకరాలు భూమిని ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నారు.ఆ భూమిని మూడెకరాలు వేరే వాళ్ళు కబ్జా చేసి సాగు చేస్తుండగా కోర్టులో కేసు వేయడంతో కోర్టు లంబాడీలకే భూమి చెందిందని తీర్పునిచ్చింది.తర్వాత కూడా మా భూమికి మేము ఖడీలు వేసిన తెంపుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.పలుమార్లు సర్పంచ్ అశోక్ రెడ్డికి చెప్పిన వినిపించుకోలేదని వాళ్ల భూమి ఇక్కడ లేదని వేరే సైడ్ ఉందని చెప్పినా వాళ్లు మాపై ఎన్నోసార్లు దౌర్జన్యానికి వస్తున్నారన్నారు. అయినా మేము సహించి పరిగి మండల ఎస్సైకి సమాచారం అందించి భూమి చుట్టూ కడీలు వేయడం జరిగిందని మళ్లీ మాకు మా భూమి మధ్యలో నుండి రోడ్డు కావాలని బెదిరిస్తున్నారని పట్టాదారులు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ భూమి గిరిజనులకే చెందిందని అందరికి తెలిసిన సర్పంచ్ మాత్రం వారిని రెచ్చగొడుతూ గిరిజనులపై దాడికి యత్నిస్తున్నారని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ వాపోయారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ...భూమి గిరిజనులకే చెందిందని ఆ భూమిపై ఎవరు కబ్జాకు వెళ్లిన ఊరుకునే ప్రసక్తి లేదని లంబాడి హక్కుల పోరాటి సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు రామ్ చందర్, గోపాల్ నాయక్,నరేష్ నాయక్,పట్టాదారులు,తండావాసులు,పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల చదువులకు దాతలు ముందుకు రావడం అభినందనీయం

**శంకర్‌పల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**

పేద విద్యార్థుల చదువులకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని, విద్యార్థులు చక్కగా వినియోగించుకుని గొప్పస్థాయికి ఎదగాలని శంకర్‌పల్లి మండల అభివృద్ధి అధికారి వెంకట్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రిటైర్డ్ వీఆర్‌వో మోకిల గ్రామానికి చెందిన పట్లోళ్ల నర్సింహ్మారెడ్డి మనవరాలు చిరంజీవి ఆన్య రెండవ పుట్టినరోజు వేడుకలు పాఠశాల విద్యార్థుల మధ్య నిర్వహించిన శుభ సందర్భంగా విద్యార్థులకు క్రీడాదుస్తులు, క్రీడా సామాగ్రి, స్వెటర్లు 200 మంది విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో వెంకట్, ఎంఈవో సయ్యద్ అక్బర్ మాట్లాడుతూ.... ఇలాంటి మంచి కార్యక్రమాలకు నర్సింహ్మారెడ్డిలాంటి దాతలు ముందుకు రావడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. దీనిపై విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. జనవరి నెల నుండి ఒక విద్యా వాలంటీర్‌ని నియమిస్తామని, ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. పి.నర్సింహ్మారెడ్డి, కుమారులు అయ్యప్పరెడ్డి, కుమారస్వామిరెడ్డి, అలేఖ్య, ఆర్య, ఆన్యలతో కలిసి గ్రామ పాఠశాలలో జరుపుకోవడం పేద విద్యార్థుల చదువుల కోసం మా సంపూర్ణ సహకారం ఉంటుందని, ఎప్పటికి ముందుంటామని ప్రతి సంవత్సరం సహకరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ గౌండ్ర రాజు, మాజీ సర్పంచులు, సాలె అడివయ్య, గౌండ్ర నర్సింలు, మాజీ ఎంపీటీసీ కావలి రాములు, పీఏసీఎస్ చైర్మెన్ వేణుగోపాల్, ఏపీవో నాగభూషణం, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎంఎ ఖాదర్‌పాష, గ్రామ పెద్దలు పాపగారి పాపయ్య, పాషా, ల్కోమ్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజా, శ్రీనివాస్, రాజు, సుచరిత, అనురాధ, శ్రీనివాస్‌రెడ్డి, శ్వేత, సంజీవ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.



క్రీడాదుస్తులు, క్రీడా సామాగ్రి అందజేస్తున్న దాతలు

# బిజెపి ఎన్ని కుట్రలు చేసిన అంతిమ విజయం తమదే

-ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసే ఓర్వలేకే ఆరోపణలు
-కడిగిన ముత్యం వలే రోహిత్‌రెడ్డి బయటకు వస్తారు
-మండల బిఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్



మాట్లాడుతున్న కోహీర్ శ్రీనివాస్

**పెద్దేముల్, డిసెంబరు 20, ప్రభాతవార్త:**

తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిపై బిజెపి ఎన్ని కుట్రలు పన్నిన అంతిమ విజయం తమదేనని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం రోహిత్‌రెడ్డిపై అవలంబిస్తున్న ఈడి చర్యలను ఖండిస్తు మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోహీర్ శ్రీనివాస్, నరేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేకు ఎన్ని ఇబ్బందులు పెట్టిన పైలెట్ హైలెట్ అవడం ఖాయమని అన్నారు. విచారణ పేరిట 6 గంటలు కాలయాపన చేసిన అధికారులు చివరకు ఎమ్మెల్యేకు అడిగింది ఆధార్‌కార్డు, పాన్‌కార్డు. పాస్‌పోర్టేనని అన్నారు. ఈడి అధికారులు ఎటువంటి ప్రశ్నలు అడుగకుండా ఎమ్మెల్యే వారికే అడిగే పరిస్థితి ఉండటం సిగ్గుచేటని విమర్శించారు. అసలు నన్ను పిలిచింది ఎందుకు, నాపై ఎటువంటి కేసులు ఉన్నాయని ఎమ్మెల్యే అడిగారు తప్పా వారు ఎమి అడగక పోవడం విడ్డూరమని అన్నారు. ఎమ్మెల్యేకు 100 కోట్లు ఇస్తామని బిజెపి నాయకులు ఎర చూపిన వాటిని లెక్కచేయకుండా తాండూరు అభివృద్ధి కోసం పాటుపడిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డేనని అన్నారు. బిజెపి పార్టీలో ఎమ్మెల్యేలుగా నిలబడటానికి ఎవరు లేకపోవడంతో బిఆర్ఎస్ నాయకులపై ఎర వేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో బిజెపి నాయకులు గెలిచేదిలేదు, అధికారంలోకి వచ్చేది లేదు, అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్‌పార్టేనని దీమా వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి ఎన్ని ఇబ్బందులు పెట్టిన కడిగిన ముత్యం వలే బయటకు వస్తారని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీప్రధానకార్యదర్శి సి.రంగయ్య, రైతుబందు సమన్వయ సమితి అధ్యక్షుడు క్రిష్ణగౌడ్, గ్రామ కమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, సీనియర్ నాయకులు ఉపేందర్,శిబ్లి, శ్రీనివాస్ గౌడ్, మహేష్‌గౌడ్, బంగ్లా రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ కొండంత అండ

- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- బీఆర్ఎస్ పార్టీలో చేరిన పాపిరెడ్డిగూడ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి



పార్టీలో చేరుతున్న పాపిరెడ్డిగూడ సర్పంచి తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి

**షాద్‌నగర్, డిసెంబర్ 20, (ప్రభాతవార్త) :**

పాత కొత్త అనే తేడాలు లేకుండా అందరిని ఒక్కటిగా చేస్తూ ప్రతి కార్యకర్త రాజకీయ ఎదుగుదలకు కృషి చేస్తున్న పార్టీ ఒక్క బీఆర్ఎస్ పార్టీనేనని, పార్టీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న ఇతర పార్టీల నాయకులు పార్టీలో చేరుతున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మంగళవారం షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామ సర్పంచి తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డిని, ఇతర నాయకులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజల అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ ఒక్క బీఆర్ఎస్ పార్టీయేనని, అందుకే నేడు ప్రజలు రాష్ట్రం నుంచి దేశం వరకు నలుమూలలా బీఆర్ఎస్ పార్టీ పాలన కోరుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో అమలు అవడం లేదని ఆయన మరోసారి గుర్తు చేశారు. ముఖ్యంగా పార్టీ ఎదుగుదలకు పార్టీ కార్యకర్తలే ప్రధాన కారణమని, అలాంటి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటు పార్టీ ముందుకు పోతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీలో పాత, కొత్త అనే తేడాలు ఉండవు అని అందరు ఒక్కటేనని అందరు కలిసి కట్టుగా పార్టీ ఉన్నతికై కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట జడ్పీటీసీ తాండ్రవిశాల శ్రావణ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

**పూడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రసంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ గ్రామ సమీపంలోగల వ్యవసాయ క్షేత్రంలో మంచన్‌పల్లి,సోమన్‌గుర్తి,పెద్ద మ్మెంతాల్,దేవనోనిగూడ, కంకల్,పూడుగుర్తి, చింతల్‌పల్లి, నిజాంపేట్ మేడిపల్లి,తిర్మలాపూర్, రాకంచెర్ల, కెరవెళ్లి, సిరిగాయపల్లి,ఘట్టుపల్లి,తదితర గ్రామాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వివరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరికి అందేలా చూడాలని ప్రజా ప్రతి నిధులకు సూచించారు.ప్రజల తాగు.సాగునీటికోసం మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ,రైతులకు రైతుబంధు,రైతుభీమా,కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ వంటి పథకాలను అమలు పరుచడం గర్వించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పూడుగుర్తి మల్లేశం,జడ్పీటీసి మేఘమాలగుప్తా,ఉమ్మడి రంగారెడ్డిజిల్లా పరిషత్తు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అజీం,పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎండి అజారుద్దీన్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి,సర్పంచులు ఉదాన్‌రావు బుచ్చన్న, శ్రీధర్‌గుప్తా,విష్ణువర్ధన్‌రెడ్డి,గోపాల్,కృషిరత్న అవార్డు గ్రహీత సిహెచ్ నర్సింహ్మా,నాయకులు లక్కం సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, రాంచెంద్రారెడ్డి, వినయ్‌రెడ్డి,శ్రీనివాస్‌గుప్తా,యాదవరెడ్డి,అమీర్‌అలీ,రాయిస్‌ఖాన్,పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పూడూరు మండలంలోని చెన్‌గోముల్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,పక్కన ఎంపిపి మల్లేశం,అజీం,మహిపాల్‌రెడ్డి తదితరులు

## ప్రభుత్వం స్పందించకపోవటం విడ్డూరంగా ఉంది

- సీఐటీయూ కార్యదర్శి రాయికంటి



ధర్నాలో మాట్లాడుతున్న సీఐటీయూ కార్యదర్శి రాయికంటి గోపాల్.

**కొందుర్గు, డిసెంబర్ 20, (ప్రభాతవార్త) :**

మిషన్ భగీరథ కార్మికులు గత ఐదు రోజులుగా ధర్నా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని సీఐటీయూ మండల కార్యదర్శి రాయికంటి గోపాల్ ఆరోపించారు. మంగళవారం మండల శివారులోని మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద కార్మికులు ధర్నా శిబిరానికి ఆయన వెళ్లి సీఐటీయూ మద్దత్తు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను పరిష్కారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రామకృష్ణ, సుదర్శన్, నాగేష్, మహేష్‌కుమార్, శ్రీకాంత్, గణేష్, శ్రీశైలం, నవీన్, శ్రీను, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రంగంపల్లికి నూతన గ్రామపంచాయతీ మంజూరు

- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రంగంపల్లి సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, ఎంపీటీసీ కోట్ల శ్రీశైలం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గ్రామ సర్పంచి శ్రీనివాస్‌యాదవ్, ఎంపీటీసీ కోట్ల శ్రీశైలం, తదితరులు

**షాద్‌నగర్, డిసెంబర్ 20, (ప్రభాతవార్త) :**

ఫరూఖ్‌నగర్ మండలం రంగంపల్లి గ్రామ పంచాయతీకి రాష్ట్ర ప్రభుత్వం సొంత భవనం నిర్మాణం కోసం నిధులు కేటాయించడం పట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, మొగిలిగిద్ద ఎంపీటీసీ కోట్ల శ్రీశైలం హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి సొంత భవన నిర్మాణానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కృషి చేసిన సందర్భంగా మంగళవారం ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను ఆయన నివాసంలో గ్రామ సర్పంచి శ్రీనివాస్‌యాదవ్, మొగిలిగిద్ద ఎంపీటీసీ కోట్ల శ్రీశైలంలు ఎమ్మెల్యేను పుష్పగుచ్చం, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీలకు సొంత భవనాల నిర్మాణాలు చేపట్టడానికి నిధులు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి సొంత భవనాలు ఎంతగానో ఉపయోగపడుతాయని వారు ఆనందం వ్యక్తం చేశారు. త్వరగా భవన నిర్మాణం పనులను పూర్తి చేసి గ్రామానికి అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. తమ గ్రామానికి నిధులు కేటాయించడం పట్ల ఎమ్మెల్యేకు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగంపల్లి వార్డు సభ్యుడు వెజ్జు రాజశేఖర్ ఉన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ ముట్టడి



**మొయినాబాద్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**

సిపిఐ రాష్ట్ర పిలుపుమేరకు చలో కలెక్టరేట్ ముట్టడికి మద్దతుగా బయలుదేరిని మండల సిపిఐ కార్యాదర్శి కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ నాయకులు, కార్యాకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు, మంగళవారం చలో కలెక్టరేట్ పిలుపునందుకోని చేవెళ్ల నియోజకవర్గం నుండి ప్రభుత్వం పై పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం, దళితులకు మూడెకరాల భూమికోసం, భూదాన్ భూముల కోసం, తెల్లరేషన్ కార్డుల పంపిణి కోసం, అర్హులై లబ్ధిదారులకు వెంటనే ప్రభుత్వం స్పందించి మంజూరుచేయాలని సిపిఐ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ముట్టడి కార్యాక్రమానికి మద్దతుగా మొయినాబాద్ మండల సిపిఐ పార్టీ నాయకులు కార్యాకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు, ఈ కార్యక్రమంలో ఆల్‌ఇండియా యూత్ ప్రసిడెంట్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండి.జెలీల్, మొయినాబాద్ మండల అధ్యక్షులు పి.శ్యామ్ సుందర్, కె.నరెందర్, వెంకటయ్య, మల్లేష్, అంజయ్య, రాములు, యాదయ్య, నరేష్, పవన్, నరహరి, జంగయ్య, పాండు, పెంటయ్య, శంకరయ్య, సబీర్, బాబు గోపాల్ కె. రామచెందర్ తధితరులు కార్యాకర్తలు పాల్గోన్నారు,

## నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం

-నిందితుడి కోసం ప్రత్యేక బృందంతో గాలింపు
- డ్రైవర్‌పై హత్యాయత్నం కేసు నమోదు

**బషీరాబాద్,డిసెంబరు 20,ప్రభాతవార్త:**

బషీరాబాద్ ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ డిఎస్పి శేఖర్ గౌడ్,గ్రామీణ సిఐ రాంబాబు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సోమవారం రాత్రి జరిగిన ఘటనపై వివరాలు అందించారు.సోమవారం రాత్రి బ్లూకోట్ విధులు నిర్వహిస్తున్న శంకర్, శివరాం.ఎస్ఐ ఆదేశాల మేరకు ఇందార్చెడ్ గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నరన్నా సమాచారంతో పట్టుకునేందుకు వెళ్లారు. కర్ణాటక రాష్ట్రం అవులం గ్రామానికి చెందిన భీమారాయ కెఎ32 టిబి 5597 నెంబర్ గల ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తుండంగా అతడిని ఆపి ఎక్కడికి తరలిస్తున్నావ్ అంటు ప్రశ్నించగా నీకెందుకు అంటూ అడ్డు వస్తే గుద్ది చంపేస్తానంటూ అతి వేగంగా కానిస్టేబుల్ శంకర్, శివరాం పై ట్రాక్టర్ తీసుకెళ్ళగా తప్పించుకునే లోపు శంకర్ ను ట్రాక్టర్‌తో ఢీ కొట్టి పారిపోతుండగా గ్రామ శివారులోని కల్వర్టుకు ఢీకొని పక్కన పొలంలో ట్రాక్టర్ బోల్తాపడగా ఆ ట్రాక్టర్‌ను అక్కడే వదిలేసి పారిపోయాడు. నిందితుడి కోసం పోలీసులు ప్రత్యేక బృందంతో గాలిస్తున్నట్లు తెలిపారు.నిందితుడిని త్వరలో పట్టుకొని శిక్షిస్తామన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి

## అంతర్గత రహదారుల నిర్మాణ పనులు ప్రారంభం



రెడ్డిపాలెంలో అంతర్గత రహదారుల నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ

**కొత్తూర్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ పంచాయతీ పరిధిలో గల రెడ్డిపాలెం గ్రామంలో సుమారు రూ.10లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన అంతర్గత రహదారుల నిర్మాణ పనులకు ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పట్టణాలతో సమానంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని, ఇందులో భాగంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రత్యేక చొరవతో ఈ అభివృద్ధి పనులు మన ప్రాంతంలో త్వరగా పూర్తయ్యేలా పనిచేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పిన్నించి హరితమధుసూదన్‌రెడ్డి, మల్లాపూర్ తండా, సర్పంచ్ రవినాయక్, మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్, రెడ్డిపాలెం గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## నిత్యావసర సరుకులు వితరణ



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న సభ్యులు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**

శ్రీషిరిడి సాయి సేవాదళ్ సహకారంతో నిత్యావసర సరుకుల వితరణ పొద్దటూర్‌లో గల వాల్మీకి గురుకుల్ ఆశ్రమానికి శ్రీషిరిడి సాయి సేవాదళ్, హైదరాబాద్ వారి సహకారంతో సభ్యులు సంతోష్, సామాజిక కార్యకర్త ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ ఆధ్వర్యంలో 25కిలోల వాషింగ్ ఫౌడర్, 16కిలోల గోల్డ్ డ్రాప్ నూనె, 10కిలోల కందిపప్పు, 2కిలోల కోకనెట్ ఆయిల్ అందించడం జరిగింది. ఈసందర్భంగా మర్పల్లి ఆశోక్, సంతోష్ మాట్లాడుతూ.... ఆశ్రమంలో 1వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకుంటున్న విద్యార్థులు తల్లిదండ్రులు లేరని దిగులు పడకుండా శ్రద్దతో కష్టపడి చదువుకుని ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని సాధించుటకు కృషి చేసి ఉన్నతమైన జీవితాన్ని అనుభావించడానికి ఛాయశక్తుల కృషి చేయాలని తెలిపి, జీవితంలో స్థిరపడిన తర్వాత మీరు కూడా సమాజం కోసం పే బ్యాక్ టూ ద సోసైటీ మీకు తోచిన రీతిలో సహాయ సహకారాలు అందించాలని తెల్పడం జరిగింది. తద్వారా సమాజమే మిమ్మల్ని కన్న పిల్లలుగా చూసుకుంటుందని తెల్పడం జరిగింది. ఈకార్య క్రమంలో వాల్మీకి గురుకుల్ సూపర్‌వైజర్ నాయుడు, చిన్న, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## మిట్టకంకల్ బస్టాండ్ వద్ద కుర్చీలు ఏర్పాటు



పూడూరు మండలం మిట్టకంకల్ గ్రామ బస్‌స్టాండువద్ద ఏర్పాటు చేసిన కుర్చీలలో దాత అనీల్ తదితరులు

**పూడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**

గ్రామాభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని గ్రామ యువజన సంఘం నాయకుడు మొగ్రి అనీల్ (బందయ్య) తెలిపారు.మంగళవారం పూడూరు మండలం పరిధిలోని మిట్టకంకల్ గ్రామ బస్‌స్టాండ్ వద్ద ప్రయాణీకుల సౌకర్యార్థం తన సొంత ఆర్థిక సహాయంతో సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోనే మారుమూల గ్రామంగా పేరున్న మిట్టకంకల్ గ్రామ ప్రయాణీకుల సౌకర్యార్థం కనీసం బస్‌స్టాండులేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు.కనీసం కూర్చోవడానికన్నా కుర్చీలను ఏర్పాటు చేయాలన్న సదుద్దేశంతో నాల్గు సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మిట్టకంకల్‌లో ప్రయాణీకుల సౌకర్యార్థం బస్‌స్టాండ్‌ను నిర్మించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మొగ్రి అంజయ్య,మిద్దెంగూడెం శివశంకర్,మొగ్రి నర్సింలు పాల్గొన్నారు.

## హెచ్‌ఆర్సీ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ మల్లారెడ్డి



నియామక పత్రాన్ని అందుకుంటున్న డాక్టర్ రొండ మల్లారెడ్డి

**మేడ్చల్, డిసెంబర్ 20. ప్రభాతవార్త :**

మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామనికి చెందిన ప్రముఖ వ్యాపార, సామాజికవేత్త రొండ మల్లారెడ్డి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ వైస్ ప్రసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హెచ్‌ఆర్సీ చైర్మన్ రాజారపు ప్రతాప్ ఉత్తర్వులు జారీ చేయగా ప్రపంచ హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా సౌత్ ఇండియా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయంలో ఆయన మంగళవారం జాతీయ మానవ హక్కుల సంఘం కౌన్సిల్ అధ్యక్షురాలు షిబాజీ, దక్షణ భారత అధ్యక్షుడు డాక్టర్ థామస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన రొండ మల్లారెడ్డి సామాజిక, ఆధ్యాత్మిక సేవ చేస్తూ ప్రజలకు తన వంతు సహయం చేస్తూ చేయూతనండిస్తున్నాడు. ఆయనను చేపడుతున్న పనులను గుర్తించి ఆయనను హెచ్‌ఆర్సీ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గుర్తించి అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా చేపట్టి, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని తెలిపాడు. మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగకుండా, మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్సీ సౌత్ ఇండియా వర్కింగ్ ప్రసిడెంట్ డాక్టర్ కొత్వాల్ దయానంద్, తెలంగాణ మానవ హక్కుల సంఘం ఉపాధ్యక్షుడు యాదగిరి, మల్లెల కృష్ణ, నాగేశ్వరరావు, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి ఆపరేటర్‌కు తీవ్ర గాయాలు

**కొందుర్గు, డిసెంబర్ 20, (ప్రభాతవార్త) :**

మండల పరిధిలోని ఆగిర్యాల సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న యాదయ్య అనే వ్యక్తికి విద్యుత్ షాక్ తగిలి తీవ్ర గాయాలు అయినట్లు గ్రామస్థులు తెలిపారు. మంగళవారం విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కన గల రైతు రాములు తమ బోరు మోటారుకు విద్యుత్ సరఫరా రావటం లేదని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చూడమని కోరటంతో యాదయ్య ట్రాన్స్‌ఫార్మర్ పైకి ఎక్కి మరమ్మత్తు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి గాయాలకు గురికాగా వెంటనే గ్రామస్థులు షాద్‌నగర్ ఆసుపత్రికి తరలించగా మెరుగైనా చికిత్స కోసం హైదరాబాద్‌కు కుటుంబ సభ్యులు తీసుకెళ్లినట్లు తెల్సింది.